ఆఫీసులో స్నేహితుడు రావుగారు నన్ను పిలిచి మీకు తెలుగు వచ్చుకదా మద్రాసులో అన్ని స్థలాలు బాగా తెలుసు. చిన్న సాయం చేయాలి. మరేంలేదు. మా వూరినుండి స్నేహితులిదరు మద్రాసు చూడ్డానికి వచ్చారు. నాకు పని ఎక్కువగా ఉంది పూర్తిగా వూరు తెలియదు. అందుకని నా మిత్రులకి పట్నం చూపించమని అడిగారు.

నాకు వారిమీద అమితమైన అభిమానం గనుక ఆయన చెప్పిన తోడనే, నేను ఆ ఇదరు మిత్రులను వెంటతీసు

మద్రాసులో చూడవలసిన ముఖ్య ప్రాంతాలన్ని వదిలి, సినిమా నటులను చూడాలన్న వారి కోరికను విని, నేను లోలోన నవ్వుకున్నాను. కారణం, ఆంధ్రులకు చాలామందికి. ఈ కోరిక వుంటుందన్న విషయం నాకు తెలుసు. తిరుపతి యాత్రికులందరిని, మదరాసులో టి. నగరులో, శ్రీ నందమూరి రామారావుగారి ఇంటిముందు. దైవ దర్శనం కోసం వేచివున్న భక్తుల్లా, వేచివున్న యాత్రికుల టూరిస్టు బస్సులతో సహా నేనెన్నో పర్యాయములు చూచివున్నాను.

● అబ్దుల్ సలాం

# చూసింది చాలు

కొని మద్రాసు మహా పట్టణాన్ని వారికి చూపించుటకొరకై బయలుదేరినాను. ● ఇద్దరు మిత్రులు విజయవాడలో ఒక బేంక్ (Bank) లో పనిచేయువారు.

సుమారు 10 గంటల ప్రాంతంలో నేను ఇద్దరు మిత్రులతోటి మద్రాసులో చాకలపేటనుండి బయలుదేరి ఏ ఏ ప్రాంతాలు చూడవలయునని వారి అభిప్రాయం అడిగినాను. మొదట మీనంబాకం విమానాశ్రయం చూచి ఆపైన సినీ నటులను చూడాలని వారి అభిప్రాయం తెల్పినారు.

కావున వారి అభిప్రాయం ప్రకారం ముందు మీనంబాకం విమానాశ్రమాన్ని చూపించి, ఆపైన త్యాగారాయ నగర్ వచ్చినాము. మొదట శ్రీ రామారావుగారిని చూచిన పిదపనే వేరే నటీ, నటులను చూదామన్నారు. సరేనని, వారిని శ్రీఎన్ టి.రామారావుగారిబంగళావద్దకు పిలుచుకొనివచ్చినాను. అప్పుడుసమయం సుమారు రెండుగంటలు కావస్తున్నది. నా మిత్రులకు శ్రీ రామారావుగార్ని చూడాలన్న ఆత్రుతలో వారికి ఆకలి బాధకూడా తెలియలేదనుకొంటాను. కానీ

నాకు ఆకలిచేత కడుపు మండుతున్నది. ఆ సమయంలో ఆ ముందు బెంచలో, తిరుపతి యాత్రముగించుకొని 3 బస్సుల నిండా వచ్చిన యాత్రికులు పురుషులు, స్త్రీలు, పిల్లలు మొదకొని. శ్రీ ఎన్. టి. రామారావుగారి బంగళాముందు ప్లాట్ ఫారం మీద నిలుచున్నారు. పసిపిల్లలు ఆకలి వలన కాబోలు ఏడుస్తున్నా. వారి ఏడ్పులనుకూడా లెక్కచేయక, తిరుమల దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరుని దర్శనార్థం వేచియున్న భక్తుల్లాగ శ్రీ రామారావుగారి ఇంటిముందు వేచి యున్న ఆ గుంపును చూచి, నేను ఆశ్చర్యపడ్డాను.

వెంటనే నేను బంగళా గేటు ముందున్న గూర్ఖావద్దకుపోయి ఉర్దూలో రామారావుని చూడాలని అడిగాను. అందుకు సాబ్ అభీ సో రాహై. తీన్ బజే ఉఠేగా అని చెప్పినాడు. అనగా అయ్యగారు నిదురపోతున్నారు మూడు గంటలకు లేస్తారు. అని దాని అర్థం. నేను ఆకలిచేత ఇంకా ఒకగంటసేపు అక్కడ కూర్చోలేక, దగ్గరలో వున్న క్యాంటీన్ వద్దకు పోయినాము. ఫలహారం తింటున్న సమయంలో ఆ గూర్ఖా మా వద్దకువచ్చి కూర్చున్నాడు. అతనికికూడా మామూలుగా ఆర్డరు ఇచ్చి వానితో ఉర్దూలో మాట్లాడినాను. అతని పరిస్థితులు విని జాలి వేసింది. కొంతమంది ధనవంతులు తమక్రింద పనిచేయువారి, కష్ట సుఖాలు గమనించే స్థితిలో వుండరు. అందుకు నిదర్శనం ఈ గూర్ఖా. మూడు గంటల ప్రాంతములో గూర్ఖా బంగళాలోనికి పోయి కొన్ని నిమిషాల్లో అయ్యగారు వస్తారు అని మాతోటి చెప్పినాడు. ఆ మాట విన్న మన ఆంధ్ర యాత్రికులంతా గుంపులుగా బంగళా గేటు ముందుకి వచ్చి చేరుకున్నారు. అందరికన్నాముందు మేము ముగ్గురం నిలుచున్నాము. మా ప్రక్కన బొబ్బిలి నుండి వచ్చిన యాత్రికులు కొంతమంది బోడితలలతో నిల్చున్నారు. కొన్ని నిముషాలు నిశ్శబ్దముగా గడచింది. ఆంధ్రుల అభిమాన నటుడైన నందమూరి తారక రామారావుగారు బంగళాలోనుండి తెల్ల పంచె, తెల్ల లాల్చీ వేసుకొని నవ్వు మొహంతో బయటకు వచ్చినారు. కొన్ని సెకన్ల కాలంలో ఒకరిద్దరితో నవ్వుతూ మాట్లాడి నమస్కరిస్తూ లోనికి వెళ్ళి పోయినారు.

తరువాత, ఇతర నటులను చూడాలని బయలుదేరినాము టి. ఆర్. రాజకుమారి ఇంటి సమీపంలో పోయినాము మా వెనుకనే ఒక అతను సైకిల్మీద వస్తూవున్నాడు. నేను టి.ఆర్ రాజకుమారి ఇంటిముందుకుపోయి ఆ యింటి వాచ్ మేనుతో మాట్లాడి వెనుకకి తిరిగి చూసే టప్పటికి ఆ సైకిల్ అతను తోటి నా మిత్రులు మాట్లాడడం చూచి నేను వెంటనే ఆ స్థలాన్ని చేరుకొన్నాను. అప్పటికే మావాళ్ళు ఆ సైకిల్ అతని తోటి సినీనటులను చూడాలని విజయవాడనుండి వచ్చిన సంగతి తెల్పి వున్నారు. అతను స్పష్టమైన తెలుగు భాష మాటాడుచున్నాడు. అతను సినిమా నటులకు మేకప్ చేయు. మేకప్ మేన్ వీరభద్రంగారి అసిస్టెంటుగా వున్నానని

ఈరోజు సాయంత్రం లోగా మీరు నటీ నటులందరినీ చూడాలను కుంటే ఈ సాయంకాలం 6 గంటలకు వాహినీ స్టుడియోలోపల నటీనటులందరికినీ ఒక టీపార్టీ జరుగుతున్నది. మీరు అక్కడికి వెళ్ళినట్లయితె అందరినీ నేరుగా చూడ వచ్చు. కానీ స్టుడియో లోపలకు పోవు టకు మీకు అనుమతి దొరకటం దుర్లభం.

మీరు ఇంతగా శ్రమపడి ఇంతదూరం వచ్చినారు కనుక నేనొక వుపాయం చెప్పుతాను అలా చేయండి, ఈ రోజు సాయంకాలం ఆ పార్టీకి నటీనటులను చూడాలని వచ్చిన మన ఆంధ్రయాత్రీక టూరిస్టు బస్సులకు శ్రీ వీరభద్రం గారు, పాసులురాసి ఇచ్చినారు, కావున నేను మిమ్ములను వారికి పరిచయం చేసాను. మీరు వారినడిగి అనుమతి పొంది పాసు తీసుకొనిపోవచ్చును, నాతో రమ్మని ఆ సైకిల్ మనిషి సైకిల్ మీదుగా ఎక్కిపోతూ వుంటే, నా మిత్రులు పట్టరాని సంతోషముతో నన్ను కూడా మరిచి అతని వెంట పరుగెత్తుచూపోవు చున్నారు. నాకు ఒక ప్రక్క అను మానం మరొక ప్రక్క అతడు మాట్లా డిన తెలుగుభాషపైన నమ్మకం కలిగినవి కానీ శ్రీరావుగారు, పంపేటప్పుడు భద్రంగా తీసుకొని రమ్మన్నవారి జ్ఞాపకం వచ్చింది. నేను ఆలశ్యం చేయ కుండా వెంటనే పరుగెడుతూ వెళ్ళి వారిని కలుసుకొన్నాను. అతను ఒక సందు మలుపు తిరిగి ఆ సందుగుండా మమ్ములను పిలుచుకొని పోవుచున్నారు. ఆ సందులో, మన అభిమాన నటుడైన శ్రీ కృష్ణగారు వుంటున్నారు. ఇరు ప్రక్కల ఎతైన భవనాలు. ఆసందులో ఒకమనిషినికూడా చూడలేము. హత్య. దోపిడి, స్త్రీ మానభంగం మొదలగు కార్యాలు జరిగినా ఎవ్వరూ సహాయం చేయలేని భయంకరమైన సందది. ఆ సందు లోపలకు పోయిన సమయంలో నా ఒళ్ళు ఎందుకో జలదరించింది. అయినా మొండి ధైర్యం కొద్దీ పోతున్నాను ఆ సందు చివర ప్రక్క ఎలక్ట్రిక్ రైలుపట్టా లున్నవి. సందు చివరినుండి ఒకతను ఒక చేతిలో గొడుగు మరొకచేతిలో ఏవో దినపత్రి కలు పట్టుకొని వస్తున్నారు. మొదట వచ్చిన సైకిలతను ఆ వస్తున్న వ్యక్తిని చూపి ఆ వస్తున్నవారే మేకప్‌మేను భద్రంగారు. ఆయనకు వందనములు చెప్పండి అని అతను మా వాళ్ళతో చెప్పినాడు. నా మిత్రులిద్దరు కనీసం ఒక డజను సార్లయినా అతనికి వంద నాలు చెప్పివుంటారు. కానీ ఆతను జవాబు ఏమియు ఇవ్వక, సైకిల్ అతనుతోటి ఏవేవో అర్థంకాని విష యాలు మాట్లాడిన పిదప మా ప్రక్కకు తిరిగి వీరెవరు అని అడిగిన పిదప నా మిత్రులు ఇద్దరు తిరిగి ఆతనికి వందనం తెల్పి, విషయం తెల్పినారు. ఆతనుకూడా తెలుగు స్పష్టముగా మాట్లాడుచున్నాడు.

విషయం అంతా విని మీరు చాలా ఆలశ్యముగా వచ్చివున్నారు అయినా ప్రయత్నించి చూస్తాను. మీరు ఇక్కడే ఉండండి స్టుడియోకు ఫోను మూలంగా విచారించి చూస్తాను. అని అతను చేతి

గొడుగు సైకిల్ అతనివద్ద ఇచ్చి పత్రికలుమాత్రం అతనివెంట తీసుకొని సందు మలుపు తిరిగిపోయినాడు వెళ్ళిన కాసేపటికి తిరిగి వచ్చినాడు. వచ్చిన వెంటనే మీకు అవకాశం వున్నది. కానీ లోనికిపోయి యాక్టర్లనుచూచి గలాభా, ఈలలు కొట్టడంలాంటి చేష్టలు చేయరాదు. మీవద్ద కేమెరాలు మొ॥ వుంటే వెంటతీసుకెళ్ళకండి ముఖ్యముగా మీవద్ద వందరూపాయిల నోట్లు ఎన్నివున్నాయి అన్నాడు. నా మనసు ఝల్లుమన్నది, వెంటనే. అన్యథా భావించకండి. నేనెందుకు అడిగానంటే। మీవద్ద వున్న పైకం, గడియారాలు. ఉంగరాలుమొదలగునవి స్టుడియో గేటులో ఇచ్చిలోనికిపోయి తిరుగు ప్రయాణంలో వాటిని మరల తీసుకోవచ్చును. కావున మొత్తం పైకం ఎంతో సరిగా లెక్కపెట్టి చెప్పండి. నేనురాసిమీవద్దనేఇస్తానుఅని అన్నాడు. నా మిత్రులు ఒకరిమొహాలు ఒకరు చూచుకొని కడకు వారిద్దరి వద్ద వున్న రూ. 42 పూర్తిగా అతనిచేతిలో ఇచ్చినారు. పిదప ఉంగరాలు అడిగినాడు ఒకతని చేతి వుంగరం సునాయాసముగా వచ్చింది. వేరొకతను కొంచెము లావుపాటి దేహం కావున అతని చేతి వుంగరము అతికష్టంమీద రక్తంవచ్చినా లెక్కచేయక తీసి ఇచ్చినారు ఇంతటికి నా అభిప్రాయం అడగకనే ఇచ్చినారు. కడకు చేతిగడియారాలు కావాలన్నాడు. తీసుకొన్న పైకం వుంగరాలు మా ఎదురుగానే ఒక కవరులో పెట్టినాడు. గడియారం అడిగిన వెంటనే నేను ఓపికపట్టక గదమాయించినాను. వెంటనే వరే పోనియ్యండి. ఈ కవరు మీద విలాసం రాసి ఇస్తాను. తీసుకెళ్ళండి అని చెప్పి ఆ కవరుపైన ఏవో పిచ్చిగీతలు గీసినట్లు రాసి. ఆ కవరు మా వాళ్ళ చేతిలో కిచ్చేసమయం ఆ కవరుని మార్చివేరే అదే మాదిరికవరు. మావాని చేతిలో ఇచ్చినాడు. కవరు చేతికందినదే చాలని నా మిత్రులు సంతసించినారే కాని. అసలు విషయం నేను తెల్సుకున్నాను వెంటనే నేను పులిలా ఒక్కగంతువేసి అతని చేయిపట్టుకొని అతని చేతిలోని పత్రికలను లాక్కున్నాను. వెంటనే నేను పట్టుకొన్న అతని చేతిని ఒక గుంజాగుంజి చేతిని విడిపించుకొని ఒకే పరుగున సందుచివరి వరకూ పోయినాడు. ఆ చివర సైకిల్ వాడు తయారుగా వున్నాడు కాబోలు, వాడుకూడ సైకిల్ వెనుక కూర్చుని వెళ్ళిపోయినారు, పట్టుకోండి పట్టుకోండి అని నేను కమిశంలో అరచినాను. కానీ ఎవరయినా వుంటేకదా పట్టుకోడానికి. నామిత్రులిద్దరూ స్తంభించిపోయినారు. కారణం వారికి అర్థంకాలేదు. నేను వారి చేతిలోవున్న కవరు తీసి చింపినాను ఇంకేముంది, అందులో ఏమున్నాయో తెలుసా? చెత్తకాగితాలు, రెండు చిన్న చిన్న రాళ్ళుమాత్రం. వాళ్ళు ఇచ్చిన పైకం. వుంగరాలు గోవిందా। వెంటనే నేను వాని చేతిలోనుండి లాక్కున్న పత్రికలలోన అదేమాదిరి ఇంకొక కవరుతీసి వారికి ఇచ్చినాను. అందులో పైకం, వుంగరాలు వున్నవి. వాటిని చూచిన నా మిత్రులు ఇద్దరూ ఒకేసారి "చూసిందిచాలు. ఇక ఒద్దుర బాబోయ్" అని విజయవాడ తిరిగి వెళ్ళిపోయినారు.

ఇది యధార్థముగా జరిగినవిషయం।